
# మనసులో మనిషి

## వింధ్యవాసిని




## ②

" శ్రీ చంద్రశేఖరం గారికి,

మీ వెడ్డింగ్ కార్డ్ అందింది. మీకు మా శుభాకాంక్షలు మీరు చెప్పినట్లుగానే, మీ అబ్బాయి రవికుమార్‌కి ఈ విషయం తెలియనియ్యలేదు. ప్రస్తుతం స్కూల్‌కి సెలవులు. ఎప్పుడూ ఇంటికి వెళ్ళటానికి ఇష్టపడని రవి ఈసారి ఏమయినా ఇంటికి వెళ్ళాలని చాలా తొందరపడుతున్నాడు. అతన్ని మేము ఆపలేకపోయాము. అందుకని, ఈనెల పదిహేనవతారీఖు, బృందావన్ ఎక్స్‌ప్రెస్‌లో పంపుతున్నాము. వచ్చి రిసీవ్ చేసుకోవలసింది.

ఇట్లు
సిస్టర్ రోజ్‌మేరీ "

షాక్ తగిలినట్లయింది భారతికి. తనకో కొడుకున్నట్లు అతనెప్పుడూ అనలేదు. ఎందుకు? ఎందుకిలా చేశారు? కొడుకున్నాడన్ని తెలిస్తే, తను పెళ్లికి ఒప్పుకోకపోవచ్చని భయమేమో! అయినా ఆయన ఇంతేనా తన్నర్థం చేసుకున్నది. తను ఎప్పుడూ తనకి పిల్లలంటే ఇష్టం లేదని చెప్పలేదే! ఎన్నాళ్ళీ రహస్యం దాచాలనుకున్నారో? అన్నీ ప్రశ్నలే. జవాబు తెలీని ప్రశ్నలు.

తన ఆలోచనల్లోపడి, గమనించనేలేదు. రామన్న వచ్చి ఎదురుగా నిలుచుని ఉన్నాడు. "అమ్మా ఎక్కడ్నించీ ఉత్తరం?" అడుగుతున్నాడు సంశయిస్తూ.

భారతి బుర్రలో ఒక ఆలోచన మెరిసింది. "ఇన్నేళ్లుగా ఇక్కడున్నాడుకదా? అతన్నడిగితే అన్ని వివరాలు తెలుస్తాయి" అనుకుంది.

"మద్రాసునించీ"

"రవిబాబు మద్రాసులో ఉంటారని మీకు తెలుసా అమ్మా?"

"ఆ విషయం నాకు తెలియనియ్యద్దని నీకూ చెప్పిపెట్టేరా మీ అయ్యగారు?" అడిగింది తీక్షణంగా తప్పు చేసినవాడిలా తల వంచుకున్నాడు రామన్న.

*

భారతి రామన్న దగ్గర్నించి తెలుసుకున్న వివరాలు చాలా తక్కువ. రవిబాబుకి చిన్నప్పుడే పోలియో వచ్చి ఓ కాలు పోయింది. ఒక క్రచ్ సహాయంతో నడుస్తాడు. అతనికీ, తండ్రికీ ఎప్పుడూ మాటలుండవు. స్కూల్లో చేరే వయసు రాగానే మద్రాసులో ఓ కాన్వెంటులో చేర్చేశాడు. అప్పుడప్పుడు సెలవల్లో వచ్చినా రామన్న గదిలోనే నివాసం. తండ్రి ఎదుటపడటం ఉండదు. ముఖ్యంగా తన కొడుకున్నట్లు కూడా చుట్టుపక్కల గానీ, ఆఫీసులో గానీ అతను ఎవరికీ చెప్పలేదు. ఈ వింత బాంధవ్యానికి అర్థం రామన్నకి తెలీదు. అడిగేందుకు ధైర్యమూలేదు. బాబు ఉన్నన్నాళ్లు జాగ్రత్తగా చూసుకుని మళ్ళీ రైలెక్కించటం అతని పని.

తనకొక అవిటి కొడుకున్నాడని, ఎవరికీ తెలియటం ఇష్టం లేకనే చంద్రశేఖరం ఆ విషయాన్ని అలా అజ్ఞాతంగా, ఆఖరికి తనకు కూడా తెలియకుండా వుంచేడని అర్థం చేసుకుంది భారతి. "ఛ! ఎంత పిరికివాడు" అనుకున్నది. తల్లి లేని కుర్రాడిని పెంచవలసిన పద్ధతి ఇదేనా?–అని ఆశ్చర్యపోయింది. అతను కేంపు నించీ ఇప్పుడప్పుడే రాడు. పదిహేనో తేదీ అంటే రేపే. బాబాయింటికి వెళ్ళటం మానుకుంది.

ఇది తనొక్కతే ఎదుర్కొనాల్సిన సమస్య. ఇప్పుడే పిన్నీ బాబాయిలకి చెప్పి వాళ్ళని బాధించటం ఎందుకు?—అనుకున్నది.

రామన్నను తోడు తీసుకొని ఆదివారం స్టేషనుకి వెళ్లింది భారతి. రవికుమార్‌కి పన్నెండు, పదమూడేళ్ళ వయసుంటుంది. అందరూ దిగేక మెల్లిగా, కంపార్ట్‌మెంటులోంచి రామన్న సహాయంతో దిగేడు. దిగగానే ఎదురుగా కనిపించిన భారతిని చూడగానే రవి ముఖం వికసించింది. "ఈమే బాబు, అమ్మగారు" పరిచయం చేశాడు రామన్న.

ఒత్తుగా ఉన్న క్రాపు, పెద్ద పెద్ద చెవులు, ఇంకా ఎరుపు తగ్గని లేతబుగ్గలు–ముచ్చటగా వున్న కుర్రవాడికి 'దేవుడెందుకిలా లోటు చేశాడో'–అనుకుంది. భారతి మనసంతా జాలితో నిండిపోయింది.

"మిమ్మల్ని.... నేను మమ్మీ అనచ్చునా?" తబ్బిబ్బయింది నేరుగా వచ్చిన ప్రశ్నకి. అయినా తొణక్కుండా, "ష్యైనాట్? తప్పకుండా" అన్నది చిరునవ్వుతో.

అంతకుముందే స్పేర్ బెడ్ రూమ్‌ని రవి కోసం ఎరేంజ్ చేసి పెట్టింది. నేరుగా తననామె, మెయిన్ హౌస్‌కి తీసుకెళుతోంటే ఆశ్చర్యంగా చూశాడు రవి.

"నేనెప్పుడూ రామన్న గదిలోనే ఉంటాను. ఎందుకిలా తీసుకెళ్తున్నారు? డాడీకి కోపం వస్తుందేమో?"

"నోనో. మరేం ఫరవాలేదు. అవన్నీ నేను చూసుకుంటాను బాబూ. ఇప్పట్నించీ, నువ్వు ఉండాల్సిందీ ఇంట్లోనే. నీకిష్టం లేకుండా, ఎవరూ, నిన్నీచోటునించీ కదిలించలేరు. నీకు నచ్చితే ఇక్కడే ఉండిపోవచ్చు. మద్రాసు వెళ్ళక్కరలేదు."

రవి కళ్ళకి ఆమె దేవతలా కనిపిస్తోంది. "మమ్మీ మమ్మీ" అని పదేపదే పిలవాలని పిస్తోంది. ఎన్నో మాటలు చెప్పాలనుంది. అయితే అవిదేమనుకుంటుందోనని వెనుకాడుతున్నాడు.

రామన్న సాయంతో స్నానం ముగించాడు. భోజనం వడ్డించి, తినేదాకా దగ్గరే కూచున్నది భారతి. మెల్లిగా మద్రాసులో అతని స్కూలు గురించి అడగటం మొదలుపెట్టింది.

"కాన్వెంటులో ఎలా ఉంటుంది? మిమ్మల్ని బాగా చూసుకుంటారా?"

"ఆఁ! బాగానే వుంటుంది"

"నీకెవరయినా ఫ్రెండ్స్ ఉన్నారా? ఎప్పుడయినా ఫ్రెండ్స్ ఇళ్ళకి వెళ్ళనిస్తారా?"

"ఉహూ. పోనియ్యరు"

క్లుప్తంగా ఉన్నాయి జవాబులు. శారీరకంగా ఇతనికీ, తండ్రికీ పోలికలంతగా లేవు. అతనంత పొడగరి కాదు; వెడల్పాటి నుదురు, కోలముఖం, చిన్న చెవులు; ఈ అబ్బాయి అందుకు పూర్తిగా వ్యతిరేకం. ఈ వయసుకే బాగా పొడవున్నాడు. తనకంటే ఓ మూడించీలు తక్కువ వుంటాడేమో. నుదుటి మీదినించి, కళ్ళని కప్పేసే వెంట్రుకల్ని పైకి విదిలిస్తూ వుంటాడు. లోతుగా ఉన్న కళ్ళలో నుంచి వచ్చే చూపులూ లోతుగానే ఉన్నాయి. అయితే ఇద్దరికీ ఒక విషయంలో పోలిక ఉంది. బిగించినట్లుగా ఉండే పలచని పెదవుల మీద చిరునవ్వు కన్పించటం అపురూపం. ఏ విషయంలోనూ సులభంగా తమ భావాలు వెల్లడించరు. అవతలి వ్యక్తినీ ఆ మనిషికి తమ మీద ఉన్న అభిమానాన్ని అంచనా వేసిం తర్వాతే, మనసులో మాట బయటికి రావటం. ఇలా ఆలోచిస్తూ ఉండిపోయి, ఇంకేమీ ప్రశ్నించలేదు భారతి.

సాయంత్రం రవిని తీసుకొని లాల్‌బాగ్‌కి బయలుదేరింది. అతనికిదే మొదలు ఇలా రావటం. ఉత్సాహంగా కన్పించాడు. క్రచ్‌తో కుంటుతూనే భారతికన్నా వేగంగా నడుస్తున్నాడు.

అలసిపోయి ఓ చెట్టుకింద బెంచీ మీద కూచున్నాడు రవి. మెల్లిగా అతని తల నిమురుతూ అడిగింది భారతి, "చూడు రవీ! మరీ మమ్మీకి నీ మనసులో మాటలన్నీ చెప్పాలి. నువ్వెందుకని ఎప్పుడొచ్చినా రామన్నతో ఉండటం? డాడీతో ఎప్పుడూ మాట్లాడవేం? నీకాయనంటే భయమా?"

రవి ముఖంలో రంగులు మారటం తెలుస్తోంది. "నాకెందుకూ భయం ఆయనంటే. ఏం చేస్తారు? నన్ను చంపేస్తారా ఏం? ఆయనకే నేనంటే అసహ్యం. నా వయిపు కన్నెత్తి చూడరు. ఎప్పుడూ మాట్లాడించరు. నాకు రామన్నంటే ఇష్టం. అతని గదిలోనే వుంటాను అందుకే" అతని కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

"ఛ! ఇంత పిల్లాడివి అలా ఏడవచ్చున్నా? ఏడ్చేవాళ్ళని మీ స్కూల్లో గేలి చేయరూ?"

"ఎందుకు చేయరు? నన్ను కుంటివాడని కూడా ఎప్పుడూ గేలి చేస్తుంటారు. అందుకే నాకు ఎవరూ ఫ్రెండ్స్ కూడా లేరు."

ఒక్కొక్క మాటే భారతి మనసుని కలచి వేస్తున్నది.

"అందరికీ అప్పుడప్పుడూ పేరెంట్స్ వస్తుంటారు చూడటానికి. నాకే ఎవరూ రారు. నన్నెవరూ పట్టించుకోరు."

తనకి తెలీకుండానే రవిని దగ్గరికి తీసుకుంది. అతని ఏడుపుకి కట్టలు వేయలేకపోతోంది.

"మమ్మీ! అయిలైక్‌యు వెరీమచ్. ఎప్పుడూ నన్నిక్కడే ఉండ నియ్యరూ?" వెక్కిళ్ళ మధ్య అంటున్నాడు.

"అలాగే బాబూ. మీ డాడీ అడ్డం వచ్చినా లెక్క చేయను. నువ్వు నా దగ్గరే వుంటావు. సరేనా?" దృఢంగా వుంది భారతి స్వరం.

నిజానికొక వయిపు ఈ అనుభవం వింతగా ఆశ్చర్యంగా ఉంది భారతికి. ఈ కుర్రవాడికీ, తనకీ మధ్య ఇంత అనురాగం ఎలా ఏర్పడింది?

వీడు ఏ జన్మలోనయినా, తన కడుపున పుట్టిన కొడుకేమో — అనుకుంది. మరుక్షణమే, ఈ నాన్‌సెన్స్ అంతా ఎందుకు? ఒక మనిషికి మరొక మనిషి మీద ప్రేమ, అభిమానం కలగటానికి కారణాలు ఉండితీరాల్సిన అవసరమేం లేదే?— అనిపించింది.

"ఒక్క మాటడుగుతాను. నిజం చెబుతావు కదూ? నీకు మీ డాడీ అంటే ఇష్టం లేదూ? నీతో ఎందుకు దూరంగా ఉంటున్నారో గానీ, ఆయన చాలా మంచివారు బాబూ!"

తల వంచుకొని జవాబు చెప్పేడు. "ఎందుకిష్టం కాదూ? ఆయన దగ్గరుండాలనీ, ఎన్నో మాట్లాడాలనీ అనుకుంటాను. కానీ ఎదురుపడినప్పుడల్లా, ఆయన చూసే చూపులతో బెదిరిపోతాను. నోట్లోనుంచి మాట రాదు" దిగులుగా వుంది అతని స్వరం.

## 6

భారతి రవిని రోజూ తనవెంట స్కూలుకి తీసుకెళుతోంది. మొదటి రోజు రాత్రి నిద్రపోయే ముందు చెప్పేడు రవి. "స్కూలు కెప్పుడు సెలవలొచ్చినా, ఇక్కడికి రావటం నాకిష్టంలేదు. ఆ మధ్యలో రామన్న మిమ్మల్ని గురించి రాసేడు. అప్పట్నించీ మిమ్మల్ని చూడాలని ఎంతగా ఎదురు చూసానో. అందుకనే సెలవు లివ్వగానే పరిగెత్తి వచ్చేస్తాను."

"మైగాడ్, ఈ పిల్లాడికి, రామన్న ఏం రాశాడు నన్ను గురించి? నామీదింత నమ్మకమెలా పెంచుకున్నాడు? నేను చేతులు చాచి ఆహ్వానిస్తానని ఎలా అనుకున్నాడు?" — అని ఆశ్చర్యపోయింది.

మొదట మద్రాసు నించీ వచ్చిన ఉత్తరాన్ని చూసినప్పుడు, తనకి తెలియనివ్వకుండా మోసం చేశాడని చంద్రశేఖరం మీద కోపం వచ్చింది. అయితే ఆ కోపం స్థానే ఇప్పుడు కొత్తగా రవితో ఏర్పడిన బంధంవల్ల అతనిపై ప్రేమ, వాత్సల్యం చోటు చేసుకున్నాయి. ఒకవేళ తనకి ముందుగానే ఈ విషయం తెలిసినా, పెళ్ళికి ఏ అభ్యంతరమూ ఉండేది కాదు. అందుకే ఇప్పుడు ఏలాగయినా, బాబుని తండ్రికి దగ్గరయేలా చేయాలని ఆమె ప్రయత్నమూ, ఆలోచనాను.

ఆ ప్రయత్నంలోనే మొదట బాబాయింటికి వెళ్ళి అన్నీ వివరించింది. మొదట ఆశ్చర్యంతో, చంద్రశేఖరాన్ని నిందించినా, కాస్త సంబాళించుకున్న తర్వాత "ఏం చేయదల్చుకున్నావు?" అని అడిగేరు. దేనికయినా మొదట అతను కేంపునించీ వచ్చేసరికి వీడు ఎదురుగా ఉండట మిష్టంలేదని కొన్ని రోజులు రవిని బాబాయి వాళ్ళదగ్గరే ఉంచాలని నిర్ణయించుకుంది, భారతి.

*

ఆ వేళ చంద్రశేఖరం వచ్చేసరికి, భారతింకా స్కూల్నించీ రాలేదు. స్నానం చేసి, కాఫీ తాగి, సిగిరెట్ కాలుస్తూ ఆఫీసు గదిలోకి వెళ్ళాడు. కాస్త పెండింగ్ వర్క్ ఏమయినా చూసుకుందామని. మొదటగా టేబిల్ మీదొక కవర్ దర్శనమిచ్చింది. అప్పటికే చింపి ఉన్న కవర్లోంచి, ఉత్తరాన్ని తీసి చదివి, కొన్ని నిముషాలు కాలుతున్న సిగిరెట్ కూడా మరిచి ఆలోచిస్తూ వుండిపోయా .

మెల్లిగా తేరుకొని కాల్‌బెల్ మోగిస్తే రామన్న వచ్చేడు 'అయ్యా' అంటూ. "ప్పుడొచ్చిందీ ఉత్తరం......"



### ఎస్. ఆదిలక్ష్మి

'పువ్వు పుట్టగానే పరిమళిస్తుంద'న్నట్లుగా తన ఐదవ ఏటనే నాట్య ప్రదర్శన ఇచ్చి పెద్దల మన్ననలు అందుకున్నారు శ్రీమతి ఎస్. ఆదిలక్ష్మి, భరతనాట్యంలోనూ, జానపద నృత్యంలోనూ సమాన ప్రతిభగల ఆదిలక్ష్మి, భరతనాట్యం ప్రముఖ నర్తకి ప్రొఫెసర్ వాసిరెడ్డి కనకదుర్గ వద్ద, జానపద నృత్యం ఆనంద్ మాస్టారు వద్ద నేర్చుకున్నారు. గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరునీర్‌మలై, మద్రాసు మొదలైన ప్రాంతాలలో అనేక నాట్య ప్రదర్శనలు ఇచ్చి, వివిధ నాట్య పోటీలలో ఆమె పలు బహుమతులు కూడా అందుకున్నారు. ఇటీవల విజయవాడ కనకదుర్గ గుడిలో నృత్యప్రదర్శన ఇచ్చి పలువురి ప్రశంసలు పొందారు. నర్తకిగా 'అభిజ్ఞానశాకుంతలం' నృత్యనాటిక ఆమెకు బాగా పేరు తెచ్చిపెట్టింది. తన అభిమాన నర్తకి, తన గురువు వాసిరెడ్డి కనకదుర్గ అనీ, తను నర్తకిగా రాణించడానికి ఆమె ప్రోత్సాహమూ, సహకారమూ లభించడం ముఖ్య కారణమనీ అంటారు ఆదిలక్ష్మి. తెలుగు వనిత అయిన ఆదిలక్ష్మికి తమిళభాష కూడా క్షుణ్ణంగా వచ్చును. ఆమె ఇటీవల విజయవాడలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి అకాడెమీ పేరిట ఒక సంస్థని ప్రారంభించారు. ఈ అకాడెమీ ద్వారా ఆమె నాట్యంలో ఉత్సాహమున్న వారికి నాట్యం నేర్పించడమే కాకుండా స్వయంగా కొన్ని నృత్య నాటికలు రూపొందించి ప్రదర్శించ మన్నారు.

"శనివారమయ్యా"

"అమ్మగారు చూసేరా?" "ఊ" అని తల వంచుకున్నాడు.

"ఏది జరగకూడదనుకున్నానో అదే అయింది" అని మెల్లిగా గొణుక్కున్నాడు చంద్రశేఖరం.

ఉత్తరం చదివి అమ్మగారేమన్నది? ఏం చేసింది?–అని అడగాలని వుంది రామన్నను. కానీ ఏదో అభిమానం అడ్డు వస్తోంది.

"నేనూ, అమ్మగారూ పోయి బాబుని తీసుకొచ్చినామయ్యా, బాబుకి అమ్మగారంటే ఎంతిష్టమో భలే ప్రేమగా చూసుకున్నారు...."

"అంటే మళ్ళీ మద్రాసు పోయేదా?"

"ఊరికి వెళ్ళలేదుకానీ, అమ్మగారే తీసికెళ్ళి విడిచి వచ్చారు....అమ్మగారొచ్చేటయిమయింది. పూలచెట్లకి నీళ్ళు పోయాలయ్యా" అంటూ తలకున్న గుడ్డని బిగించి కట్టుకుంటూ వెళ్ళిపోయాడు రామన్న.

భారతి రానే వచ్చింది. నేరుగా తన దగ్గరికొచ్చి పలకరిస్తుందనుకుంటే అలాంటిదేం చేయకుండా, ముఖం కడుక్కొని మేడమీదికి వెళ్ళిపోయింది. ఇదంతా కోపమేనని తెలుసు. అయినా తానేదో తప్పు చేశానని ఆమె ముందు తగ్గిపోవటం ఇష్టం లేదు. ఎంతసేపు చూసినా, వచ్చే సూచనలేం లేవు. తనే బయలుదేరాడు.

కావాలనే ఉదయం టేబిలుమీదుంచి వెళ్ళింది ఉత్తరాన్ని. అతను తనై వచ్చి ఏం మాట్లాడతాడో చూద్దామనే అలాచింకంగా వుండిపోయింది.

"ఏమిటలా పడుకున్నావు? ఒంట్లో బాగులేదా?"

"ఉహూ ఏంకాదు. కాస్త అలసటగా వుంది" నిజంగా ముఖం కాస్త పీక్కుపోయినట్లు కన్పించింది. సడన్‌గా రవి విషయం తెలిసి కాస్త షాకయి వుంటుంది–అనుకుని వెళ్ళి, పక్కనే కూర్చుని మీద చేయి వేసాడు. భారతి లోలోపల ఉడికిపోతూ వుంది. ఎన్నో అడగాలని వుంది అతన్ని నిలదీసి మరీ! అయినా, అయినా....తనడక్కుండా అతనే అన్నీ వివరించి చెబుతాడేమోనని ఆశ ఓ వయిపు.

"రవి వూరెళ్ళిపోయాడా?"

ఉపోద్ఘాతం లేకుండా మొదలు పెట్టిన అతని తీరుకి ఆశ్చర్యపోయింది. ఈయన తత్వం నేనెప్పటికయినా అంచనా కట్టగలనా అనుకొంది.

"మీరు తెలుసుకోవాలా ఆ విషయం?" అని అడిగింది.

"భారతీ! ఏమిటిది? కొత్తరకంగా మాట్లాడుతున్నావ్? ఇప్పుడేమయిందని? వాడ్ని నా కొడుకుగా నేనెప్పుడూ చూడలేదనీ, మా ఇద్దరి మధ్యా ఎన్నో ఆమడల దూరం ఉందనీ నువ్విప్పటికి గ్రహించే ఉంటావు. నీవు కూడా వాడ్ని గురించి పట్టించుకోనవసరం లేదు. వాడు పెద్దయినా ఎవర్నీ అడుక్కునే అవసరం లేకుండా జరిగిపోయేంత డబ్బుంది వాడికి బేంకులో. తండ్రి పేరుతో నేనింకేమీ చేయాలనీ అనుకోవడం లేదు. అందుకే.... ఆ విషయం ముందుగా నీకు చెప్పి మనసు పాడు చేయద్దనుకున్నాను. ఇలాంటి విషయాల గురించి చర్చించటం వల్ల ఎవరికీ ఒరిగేదేం ఉండదుకదా!"

"ఓహో! ఎంత చక్కగా సమర్థించుకుంటున్నారు? రవికీ మనకీ ఏ సంబంధం లేదు. వాడిని గురించిన బాధ్యతాలేదు అంటున్నారా?" కోపంతో రెచ్చిపోతోంది భారతి.

"వాట్ నాన్‌సెన్స్. వాడిని గురించి, నీకే ఎక్కువ తెలుసా? వాడొక పదమూడేళ్ళ అమాయకపు కుర్రాడనుకుంటున్నావేమో! నోనో. వాడికి వయసుకి మించిన ఆలోచనలు. ఆలోచనల్నిండా విషమే. ఆ విషాన్ని చేర్చిన మనిషిపోయినా, ఈ అవిటివాడు మిగిలాడు గుర్తుగా."

"ఓకే! అనవసరంగా కోపాలెందుకు? అంతా వివరంగా చెప్పండి. రవి గురించి ఎన్ని చెప్పినా వినటానికి సిద్ధంగా వున్నాను."

"నా కిరవయ్యేళ్ళయినా రాక ముందే రజనితో పెళ్ళయింది. మా వాళ్ళు కట్నం ఆశతో, ఆ పెళ్లి చేసి ఇల్లరికం పంపారు నన్ను. మా మామ ఆస్థి, అధికారం అంతా పేరుకి నాచేత ఉంచినా, ఇంటా బయటా చీత్కారాన్నే ఎదుర్కొన్నాను. అందరూ నన్ను చులకనగానే చూశారు. కానీ నేనెంత నష్టపోతుందీ అర్థం చేసుకున్నవారు లేరు.

"పెళ్ళయిన నెల రోజులగ్గానీ, రజనికి మూర్ఛల జబ్బుందని నాకు తెలియలేదు. అందుకనే నా లాంటి వాణ్ణి, అల్సేషియన్ డాగ్‌లా పడుండే వాణ్ణి వెతికి తెచ్చుకున్నారు. ఆ బాధని ఓ సంవత్సరం భరించాను. ఇక నావల్ల కాలేదు. సొంతంగా ఓ ఉద్యోగం సంపాదించుకున్నాను.

"అప్పటివరకూ కాస్తో కూస్తో కనిపించే అపేక్ష బొత్తిగా కరవయింది నా కింట్లో. రజనికి కోపం – వాళ్ళ నాన్న చెప్పు చేతల్నుండి తప్పించుకుని, ఆయన క్కోపం తెప్పించావనని. అంతకంటే తను రోగిష్టినయినా, నేను అనుభవిస్తున్న ఆస్తి తనది అనే అహంకారం వుండేది ఆమెలో. నేనా పరిధిలోంచి తప్పించుకున్నానని ఉక్రోషం. అనవసరంగా నన్ను చీకాకుపరిచి, అవమానపరిచి కోపం తెప్పించేది.

"జైల్లో ఖైదీలా వున్నానేమో, కోపం వస్తే పిచ్చిగా ప్రవర్తించేవాణ్ణి. తరచు ఆమెకి వచ్చే మూర్ఛలకి నేనే కారణమనే దోషాన్ని అంటగట్టేవారు. అలాంటి స్థితిలోనే రవి పుట్టాడు. నాకంటూ ప్రత్యేకంగా లేని సంసారం, క్షణక్షణమూ నన్ను హీనంగా చూసే భార్య, ఆవంతయినా అండర్‌స్టాండింగ్ లేని దాంపత్యం – వీటి మధ్య వీడు పుట్టటం నాకేం ఆనందాన్ని కలిగించలేదు.

"వాడికి ఏడాది వయసు కూడా రాక ముందే పోలియో వచ్చి ఓకాలు బలహీనమయి పోయింది. మెల్లిగా మాటలొచ్చి బుద్ధి తెలిసేసరికల్లా వాడి మనసు విషపూరితమయి పోయింది. నేను ఉద్యోగ రీత్యా ఎక్కువగా కేంపులు వెళ్లేవాణ్ణి. వారానికొకటి రెండు రోజులు ఇంట్లో వున్నా ముళ్ళ మీదున్నట్లుగా వుండేది. రజనికి స్నేహితులు, షికార్లు ఎక్కువ. నేనుంటే వెంట తిరగమని వేధించేది. దిష్టి బొమ్మలా ఆమె వెంట వెళ్ళటం, లేని ప్రేమ నటించటం నాకసహ్యం. ఉద్యోగం మానెయ్యమని పోరు పెట్టేది. ఆ ముష్టి ఉద్యోగంతో ఏం వస్తుందని ఎగతాళి చేసేది. రవి మాత్రం నా దగ్గరికెప్పుడూ వచ్చేవాడు కాదు. ఒకవేళ నేనే దగ్గరికి తీసుకునే ప్రయత్నం చేసినా వాళ్ళమ్మ అడ్డు పడేది.

"ఆ పరిస్థితుల్లో వాడికి నేనంటే ఏం గౌరవముంటుంది? తండ్రి అనే అభిమానమెలా ఏర్పడుతుంది? చివరి కొకరోజు మా ఇద్దరి మధ్యా పెద్ద గొడవ జరిగింది. ఒళ్ళు తెలియని కోపంలో రెండు చెంప దెబ్బలు వేశాను. అప్పుడు మూర్ఛపోయిన రజని మళ్ళీ మేల్కొనేలేదు. అదే ఆఖరు. ఇక ఆ ఇంట్లో నేను వుండాల్సిన అవసరమేమీ లేక వెళ్ళిపోయాను. బాబుని మాత్రం నాతో వెళ్ళనీయలేదు వాళ్ళతాత. వాణ్ణి నేను వాళ్ళమీది కోపంతో మాడ్చి చంపేస్తానట.

తర్వాత రెండేళ్ళకి కాబోలు ముసలాయన పోయాడు. ఆస్తినంతా అమ్మి, రవి పేరున బాంక్‌లో వేసి వుంచాడు ముందే. చనిపోయిన తర్వాత రవి నా దగ్గరికి వచ్చాడు.

వచ్చినవాడు ఒక్కసారి నన్ను 'డాడీ' అని ప్రేమగా పిలిచి వుంటే, నేను సంతోషంగా నా చేతులు చాచేవాణ్ణి. ఉహుఁ వాడికి నేనంటే పడదు. వాళ్ళమ్మను నేనే చంపానని వాడి నమ్మకం. మా మధ్య ఏనాడో తెగిపోయిన వంతెన తిరిగి సరిజేసే ప్రయత్నం నువ్వు చేసి లాభంలేదు. ఓకాలు లేక పోతేనేం, కాలి మీద కాలేసుకుని తినగలిగినంత డబ్బిచ్చేడు వాళ్ళ తాత.

బహుశా వాణ్ణి మీ బాబాయిగారింట్లో ఉంచా వనుకుంటాను. వెంటనే పిలిపించు. మద్రాసుకి పంపేస్తాను.''

తను చెప్పదలచిందంతే అన్నట్లు, లేచి వెళ్ళి పోయాడు. అతను చెప్పిన విషయాలని గురించే ఆలోచిస్తూ అలాగే పడుకుంది భారతి. తర్వాత రవిని చూసొద్దామని బయలుదేరింది. చెప్పులు వేసుకొంటుంటే చెప్పాడు చంద్రశేఖరం, "వాణ్ణి తీసుకొచ్చేయి. వాళ్ళకెందుకు భారంగా?'' పల క్కుండా వెళ్ళిపోయింది భారతి.

7

భారతి భర్త మాటలు లెక్కచేయలేదు. రోజూ స్కూలుకు వెళుతోంది. వీలయినప్పుడల్లా, అటు వెళ్ళి రవిని వెంట తీసుకు వెళుతోంది. వాణ్ణి తాత్కాలికంగా ఎయిత్‌క్లాస్ పిల్లలతో కూచో బెడుతోంది; అడిగిన వాళ్ళకంతా ధైర్యంగా మా అబ్బాయి అనే చెబుతోంది. అప్పుడే కొంతమంది స్నేహితులయారు రవికి. భారతి ప్రోత్సాహంతో వారితో ఇన్‌డోర్ గేమ్స్ ఆడటం అలవాటు అవు తున్నది అతనికి.

చంద్రశేఖరానికి విషయాలేవీ భారతి చెప్పక పోయినా అన్నీ చూచాయిగా తెలుస్తోనే వున్నాయి. అతని స్నేహితుల పిల్లలు కొందరు, భారతి స్కూల్లోనే చదవటం. అలా అలా, చంద్రశేఖరం భార్య ఎవరో అబ్బాయిని సాకుతూంది అనుకోవటం తెలిసింది. ఇదెంత కంటగింపుగా ఉన్నా ఏమీ చేయలేకపోతున్నారు అతను. అసలా మెకంత ధైర్యం ఎలా వచ్చిందో అర్థం కావటం లేదు.

అవిటి పిల్లవాడు అనగానే వాడి తల్లిదండ్రుల మీద ఎంత జాలి చూపుతారో తను ఊహించగలడు. ఆ జాలి అంటేనే అతనికి అసహ్యం. ఇన్నాళ్ళూ నలుగుర్నీ కమాండ్ చేయగలవాడుగా, ఓ సుపీరి యర్ ఆఫీసర్‌గా దర్పంగా ఉన్నవాడు, వీడు నా కొడుకని చెప్పుకోవటం సిగ్గుకాదూ? ఇలా సాగేయి అతని ఆలోచనలు. ఇద్దరూ ఒకే ఇంట్లో ఉంటున్నా, భారతీ చంద్రశేఖరమూ సరిగ్గా మాట్లాడుకొని ఎన్నాళ్ళయిందో. ఒకర్నొకరు తప్పించుకు తిరుగుతున్నారు. తన మాట అవతలి మనిషి వినటం లేదని, ఇద్దరికిద్దరూ కోపంగా, పట్టుదలగానే ఉన్నారు.

*


భారతి స్కూల్‌కి తయారవుతోంది. చంద్రశేఖరం హెచ్చరించాడు. "వాణ్ణి రోజు తీసుకొచ్చెయి. సోమవారం ట్రెయినుకి బుక్ చేసాను. స్కూలుకో లెటర్ కూడా రాసాను,'' అని.

"ఎందుకండీ ఇక్కడ సంతోషంగా ఉన్న కుర్రాణ్ణి, గతిలేనివాడిలా అక్కడ పడేస్తానంటారు? ఓ పెద్ద కాన్వెంటు చూసి చేర్పెయ్యిగానేనరా? వాడి మంచీ చెడూ ఎప్పుడయినా ఆలోచించేరా? కనీసం నెలకొక్కసారయినా వాణ్ణి చూసొస్తారా? హు! ఇలాంటి తండ్రి ఏ కుర్రాడికీ ఒద్దు'' అంటూ కళ్లు తుడుచుకుంది భారతి.

"ఓహ్ వాణ్ణి నా దగ్గర చేర్చుకోవాలని నేనెంత బాధపడ్డానో నీకేం తెలుసు? అక్కడ బాగా చూసుకుంటారనేకదా వదిలింది? కొత్తలో ఎన్నిసార్లు చూడటానికి వెళ్లినా ఒక్క మాటయినా ఆడేవాడు కాదా వెధవ. వాడివన్నీ వాళ్ళమ్మ బుద్ధులే. నేనంటే ఏమాత్రం గౌరవం లేదు. ప్రతీ సారీ వెళ్ళి, ఫూల్‌లా తిరిగి రావటమెందుకని మానేసాను.''

"ఏది అడిగినా సమర్థింపు మాత్రం బాగా చేసుకుంటారు. పోనీ సెలవుల్లో వచ్చినప్పుడయినా, వాణ్ణి ఎందుకలా వెలివేసారు. ఓహ్! మెల్లిగా అర్థమవుతోంది మీ బాధ. ఇంట్లో ఉంచుకుని, నలుగురికీ మీ కొడుకని చెప్పుకోవటం నామోషీ యేమో. ఈవేళ వాణ్ణి తీసుకురావాలనుకున్నాను, కానీ, మీ మాటకోసం కాదు. ఇప్పట్నించీ ఇక్కడే మనింట్లోనే ఉంటాడు. మీకిష్టం లేకపోతే వాడి ముఖం చూడొద్దు. కావాలంటే అందరూ అను కుంటున్నట్లు, నేనే వాణ్ణి సాకుతున్నాననీ, మీకేం సంబంధం లేదనీ చెప్పుకోండి. పరవాలేదు,'' అనేసి వెళ్ళిపోయింది.

అలాగే ఆలోచిస్తూ వుండిపోయిన చంద్రశేఖరా నికి నీరసం వచ్చినట్లయింది. ఆఫీసుకి సెలవు పెట్టేసాడు. అసలు కొన్ని రోజులుగా, ఆఫీసుకు వెళుతున్నా, అక్కడ అతను సవ్యంగా చేస్తున్న




తూర్పు ఫ్రాన్స్‌లోని 'మెజ్' అన్న ఊళ్ళో పోలీసులు ఒక దొంగను అరెస్ట్ చేశారు. ఆ దొంగ మామూలు దొంగతనాలు చేసే దొంగకాదు. అదోరకమైన 'సెక్స్ పిచ్చి' దొంగ! ఆడవాళ్ళ అండర్‌వేర్లూ, బ్రాషియర్లు, లోపలవేసుకునే లంగాలూ, చిన్న లాగూలూ—ఇవీ అతను దొంగతనం చేసినవి. అలా అతను దొంగిలించినవి, మొత్తం 1307 వున్నాయట! తనవయసు 37 ఏళ్ళు అనీ, అవన్నీ లాండ్రీల్లోనూ, ఇళ్ళ పెరళ్లలో ఆరవేసి వుండగానూ దొంగిలించినట్టుగానూ అతను పోలీసులకి చెప్పాడు. పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి బెయిల్ మీద విడిచిపెట్టి, పోగొట్టుకున్నవారు వారివారి గుడ్డలను గుర్తుపట్టి, తీసుకో వలసిందిగా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. మరి, అవన్నీ పోలీస్ స్టేషన్లలో వున్నాయి గనక, స్త్రీలు వెళ్ళి తమ గుడ్డలు తెచ్చుకుంటారా— అన్నది తలెత్తిన మరో ప్రశ్న!

దేమీ లేదు. "ఏమిటిది? నన్నిలా దోషిలా నిలబెట్టి అడిగే అధికారం ఈమె కెవరిచ్చారు? ఇంత డామినేటింగ్ టైప్ అనుకోలేదు తను. చిన్నగా ప్లాటినమ్ బొమ్మలా ఉన్న ఈమెలో ఇంతటి గుండె ధైర్యముందా?"- అని ఆశ్చర్యపోతున్నాడు. తన ఎదుటపడి, నోరువిప్పి మాట్లాడటానికి సంశయించే వారి మధ్య అధికారిగా ఇన్నేళ్ళుగా అలవాటుపడిన వాడికిది కొత్తగా వుంది.

మధ్యాహ్నానికి జ్వరం వచ్చింది. భోజనం చేయాలన్పించలేదు. రామన్నతో ఓ టాబ్లెట్ తెప్పించి వేసుకుని పడుకున్నాడు. నిద్రలో ఎన్నెన్నో కలలు; అర్థం లేని ఆలోచనల రూపాలు. మెలుకువ వచ్చేసరికి అతనికి బాగా గుర్తున్నదొకటి అది— తను, భారతీ, ఇద్దరి భుజాల మీద చేతులేసుకుని నడుస్తూ, నవ్వుతూ కబుర్లు చెబుతున్నాడు రవి. చుట్టూ దగ్గరలో ఉన్న మొక్కలు, వాటిలోని పూవులు, దూరంలో కనిపిస్తున్న నీలికొండలు, ఆకాశంలో అప్పుడప్పుడు ఎగుర్తున్న పక్షులు— అన్నీ తమని చూసి మెచ్చుకుంటున్నట్లనిపించింది.

సాయంత్ర ఐదు గంటలయిందేమో. ఇంటి ముందు ఆటో శబ్దం విన్పించింది. కళ్లు తెరిచి, చూడటానికి ధైర్యం చాలలేదు. భారతి నేరుగా వచ్చి, తన దగ్గర కూచుని 'ఎందుకలా వున్నారు?' అని అడిగితే బాగుండుననిపిస్తూంది. కాస్సేపటికి ఎవరో మంచం మీద కూచోవటం తెలిసింది. కళ్లు విప్పలేదు చంద్రశేఖరం.

ఎంతసేపయినా కదలిక కన్పించక, 'భారతీ' అని పిలుస్తూ కళ్లు తెరిచాడు. అప్పుడుగానీ తెలియలేదు పక్కనున్నది రవి అని. తన ముఖంలోకే చూస్తో వున్నాడు రవి. వాడి ముఖం తేటగా, అమాయకంగా కన్పించింది.

"మమ్మీ ఫ్రూట్ జూస్ తేవటానికి వెళ్లింది. మీకెలా వుంది?" అడిగాడు రవి తల వంచుకుని. చంద్రశేఖరం తలవని పరిణామం ఇది. తనని చూడగానే విషాన్ని కక్కేవాడి కళ్ళలో ఏదో మార్పు తోస్తోంది. 'ఒకవేళ భారతి చెప్పిందే నిజమేమో. నేనే వాణ్ణి దూరం చేశానా? ఇప్పుడు గానీ తను ఈ అవకాశాన్ని వినియోగించుకోకపోతే, వాడెప్పుడూ వంతెనకాచివరే ఉండిపోతాడు.' అనిపించింది.

బిగించినట్లున్న తండ్రి పెదవులపై మెల్లిగా చిరునవ్వు ఉదయించటంతో ధైర్యం వచ్చింది రవికి. "నువ్వెలా ఉన్నావు బాబూ?" అడిగేడు చంద్రశేఖరం.

"అయామ్ ఫైన్ డాడీ! మమ్మీకి నేనంటే చాలా ఇష్టం. నాకిక్కడే మమ్మీ స్కూల్లోనే బాగుంది" తను డాడీతో అన్న మాటలు మాట్లాడటం అతనికే వింతగా అనిపిస్తోంది. ఇదంతా – మమ్మీ చెప్పిన మాటలు, ఇచ్చిన ధైర్యమూ – వాటి ప్రభావం. 'మమ్మీ నిజంగా దేవత' అనుకున్నాడు రవిబాబు.

"అవును బాబూ! మీ మమ్మీ చాలా మంచిది. ఇంక నువ్వెక్కడికీ వెళ్ళనక్కరలేదు" అంటుండగానే భారతి పళ్ళరసం గ్లాసుతో వచ్చింది.

ప్రేమగా 'డాడీ' అన్న పిలుపు ఒక్కసారి విన్న తర్వాత 'అబ్బ! వీడు నా కొడుకు.' అనుకుంటే ఎంతో సంతృప్తిగా వుంది చంద్రశేఖరానికి. జ్యూస్ తాగేసి, భారతిని పక్కన కూచోబెట్టుకుని, "అయామ్ సారీ భారతీ! ఇన్నాళ్లకి నువ్వు నా కళ్ళు తెరిపించేవు" అన్నాడు.

[ఐపోయింది]

5 సంవత్సరాలు గ్యారంటీ గల మెరీ సూపర్ స్పెషల్ బంగారు కవరింగ్ నగలను 15 సంవత్సరాల పరిశోధన ఫలితంగా – భారత దేశంలో ప్రప్రథమంగా తయారు చేస్తూ, దేశమంతటా విరివిగా వి. పి. పి. ద్వారా పంపే సంస్థ. ఉచితంగా కేటలాగ్ పొంది అన్ని వివరాలు చూడగలరు. ఇందులోని సంఖ్యలు సూచిస్తూ, ఉత్తరం రాస్తే, వీ. పి. పి. ద్వారా వస్తువులు పంపబడతాయి.

(వి. పి. పి. చార్జీలు అదనం)




MERI GOLD COVERING WORKS ESTD: 1963
TRADE MARK (346088).
14, RANGANATHAN STREET, T. NAGAR, POST BOX No. 1405, MADRAS-600 017